నేటి దినపత్రిక
# సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
గురువారం 01 ఫిబ్రవరి 2024
పేజీలు 8

# కన్ఫ్యూజన్ లో.. కావలి" టిడిపి..!?

**- కేడర్ మాత్రం.. కావ్య" ఇంటికి క్యూ**
**- అభ్యర్థి ప్రకటనపై.. జాప్యం ఎందుకో..?**
**- రింగ్ మాస్టర్ గా" బీద"..!!**



**కావలి, మేజర్ న్యూస్** అన్నీ ఉన్నా.. అల్లుడు నోట్లో .. అన్న చందంగా మారింది ఆ పార్టీ పరిస్థితి.. గతంలో ఎన్నడూ లేని విధంగా అక్కడ ఆ పార్టీ బలం పుంజుకుంది. ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన.. గెలుపు మాదే అంటూ రెట్టించిన ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్యాడర్ కు భరోసా ఇవ్వాలి.. ఇతనే మీ నాయకుడు అంటూ బల్ల గుద్ది చెప్పాలి.. అయితే ఆ నియోజకవర్గంలో అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. దీనికి ఆశవాహుల సంఖ్య పెరగడమా... లేక అధిష్టానం నిర్లక్ష్యమా.. ఏది ఏమైనప్పటికీ.. కన్ఫ్యూజన్ లో ఆ పార్టీ కొట్టుమిట్టాడుతోంది.

**- కావ్య" ఇంటికి క్యూ కడుతున్న కేడర్.**

జిల్లాలోని కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ప్రకటనపై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తోంది. అయితే ఇక్కడి నుండి పోటీ చేసేందుకు ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు. కాగా వీరిలో ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి ముందు వరుసలో నిలిచారు. ఇప్పటికే ఆయనకు సీటు ఖరారు అయిందని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. దీంతో తెలుగు తమ్ముళ్లు ఆయన నివాసానికి క్యూ కడుతున్నారు. అదే రీతిలో కావ్య స్పందిస్తూ. కావలి నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటిస్తూ వివిధ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల కు దగ్గర అయ్యే పనిలో నిమగ్నమయ్యారు.

**- అభ్యర్థి ప్రకటనపై జాప్యం ఎందుకు..?**

ఇప్పటికే అధికార పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. ప్రస్తుత ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బరిలో దిగుతున్నట్లు అ పార్టీ స్పష్టం చేసింది. దీంతో ఆయన తనదైన శైలిలో పనిచేస్తూ ముందుకెళ్తున్నారు. కానీ ప్రధాన ప్రతిపక్షం మాత్రం అభ్యర్థిని ప్రకటించడంలో జాప్యం చేస్తోంది. దీనివల్ల ఆ పార్టీకి లాభమా.. నష్టమా అన్నది పక్కన పెడితే.. ఆలస్యం అయ్యే కొద్ది పార్టీ బలహీనపడటం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి పరిస్థితులు తలెత్తడం వల్లే జిల్లాలో టిడిపి ఘోరంగా నష్టపోయిందని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపికి అభ్యర్థి వ్యవహారం తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది.

**- రింగ్ మాస్టర్ గా"బీద"..!!**

కావలి రాజకీయాలు బీద రవిచంద్ర చుట్టూ తిరుగుతున్నాయి అనేది బహిరంగ రహస్యమే.. మొదటి నుండి బీద కావలి పై కోటి ఆశలు పెట్టుకున్నారు. అయితే పరిస్థితులు ఆయనకు అనుకూలించలేదు. కాగా ఈ దఫా తన భార్యను బరిలోకి దింపాలని రవిచంద్ర భావించినట్లు సమాచారం. అయితే అనుహరీతిలో కావలి టిడిపిలో ఆశావహుల సంఖ్య పెరగడంతో పాటు, బలమైన నాయకులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. దీంతో బీద ఓ అడుగు వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి తలెత్తింది. అధిష్టానం కూడా ఆయన జోక్యాన్ని తిరస్కరించినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో తనకు ముఖ్యుడైన మాలేపాటి సుబ్బా నాయుడు ను ప్రోత్సహించారు. ప్రస్తుతం టికెట్ రేసులో ఆయన కూడా ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ తన పంతం నెగ్గించుకో వాలని ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరి ఈ చిక్కుముడి విప్పేది ఎప్పుడు.. ఆ పార్టీలో ఐక్యత రాగం.. పలికేది ఎప్పుడో అన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతోంది.

## నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ అనిల్

**- సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరో..?**



**నెల్లూరు, మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పై బుధవారం రాత్రి క్లారిటీ ఇచ్చింది. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో తొలిసారిగా పార్లమెంట్ అభ్యర్థిగా ఆయన బరిలో దిగుతున్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండుసార్లు గెలుపొందారు. ముఖ్యమంత్రి

మిగతా 2లో

పదవీవిరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ షేక్.సలీమ -కరీమ్ సాహెబ్ గార్లు
క్రైమ్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్



శ్రీ పి.పరమేశ్వర రెడ్డి గారు
ఎస్పీ, తిరుపతి జిల్లా.



తమ్ముడు
షేక్.నజీర్ బాషా
బ్రాంచ్ మేనేజర్
ఉమ్మడి నెల్లూరు జిల్లా నేటి దిన పత్రిక సూర్య

1992 నుండి 31 జనవరి 2024 వరకు క్రైమ్ బ్రాంచ్ నందు హెడ్ కానిస్టేబుల్ గా అంతర్జాతీయ నేరగాళ్ళ ముఠాలను ఛేదించి లక్షలాది రూపాయల ప్రాపర్టీని రికవరీ చేసి ఉన్నతాధికారుల మన్ననలు పొంది, సహోద్యోగులకు ఆదర్శంగా నిలచి 100కు పైగా అవార్డులు, రివార్డులు అందుకొని విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి గారి చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన

శ్రీ షేక్.కరీమ సాహెబ్ గారికి
మా హృదయపూర్వక అభినందనలు...

భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో...
సుఖసంతోషాలతో వుండాలని కోరుకుంటూ...

కుమారులు
షేక్.సిరాజ్
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బెంగళూరు.

డా॥ షేక్.షరీఫ్ M.B.B.S., P.G.,
ఆర్థో, నారాయణ హాస్పిటల్, నెల్లూరు.

అన్నదమ్ములు, బంధుమిత్రులు

# దుగరాజపట్టణంలో టీడీపీ భారీ చేరికలు



**వాకాడు మేజర్ న్యూస్**గూడూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ వాకాడు మండలంలోని దుగరాజపట్టణం గ్రామంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున 200 కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామం లో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం లో గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మధురెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి, శ్రీనివాసులు రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, నెల్లూరు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వరప్రసాదిని సోమశిల జలాశయం

### -డ్యామేజిలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

### - నిలిచిపోయిన మరమ్మత్తులు

**ఆత్మకూరు,మేజర్న్యూస్:**జిల్లా వరప్రసాదిని, రైతులపాలిట ఆధునిక దేవాలయం, నెల్లూరు జిల్లారైతులకు సాగునీరు, ప్రకాశం జిల్లాకు సాగునీరు, తమిళనాడుకు తాగునీరందిస్తున్న సోమశిల ప్రాజెక్టు భద్రతపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సర్వత్రా విమర్శిస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలంలో ఉన్న సోమశిల జలాశయాన్ని ఇటీవల నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పరిశీలించారు. రెండేళ్ళ క్రితం వరదలకు సోమశిల జలాశయం ముంగిట ఆఫ్రాన్ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రభుత్వం అక్కడి డ్యామేజిల గురించి సక్రమంగా పట్టించుకొనకపోగా మళ్ళీ గత ఏడాది కూడా భారీ వర్షాలు కురవడం, ఈదపా గత 3రోజులుగా ఓమోస్తరు వర్షం కురుస్తుండడంతో మరింతగా పగుళ్ళు పెరుగుతాయని, ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడిందని శ్రీధర్ పేర్కొన్నారు. సోమశిల, కండలేరు జలాశయాలు, నెల్లూరు, సంగం బ్యారేజిలు, కనిగిరి,సర్వేపల్లి రిజర్వాయర్లు తదితరాల్లో దాదాపు180టిఎంసిల నీటిని రైతులకు అందించే పరిస్థితి కాగా అందుకు కీలకం సోమశిల ప్రాజెక్టు అని , ఇంతటి ప్రాధాన్యత కలిగిన సోమశిల జలాశయం వద్ద 2021 నవంబరులో తుఫాన్లు, వరదల సమయంలో ముందుభాగాన పలు దిమ్మెలు, కాలువలు తదితరాలు దెబ్బతిన్నాయని, 20నుండి30అడుగుల గోతులు పడ్డాయని, ఈవిషయయమై తాను అప్పట్లో పర్యటించి పరిశీలించి తమ పార్టీ అధినేత ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళామని, ప్రాజెక్ట్ కమిటీ పర్యటించి పరిశీలించి నివేదిక కూడా ప్రభుత్వానికి ఇచ్చారని శ్రీధర్ పేర్కొన్నారు. దెబ్బతిన్న వాటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేయకుంటే తీవ్ర నష్టంవాటిల్లే ప్రమాదం ఉందని , జలాశయం ముంగిట పెద్ద గోతులు ఏర్పడితే జలాశయపునాదులకు దెబ్బతగిలే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు,చిత్తూరు,ప్రకాశం జిల్లాల సాగునీరు, తమిళనాడుకు తాగునీరు అవసరాలు తీరుస్తున్న అత్యంత ప్రాధ్యాన కలిగిన, ప్రయోజనకరమైన ప్రాజెక్టు అని, అలాంటి ప్రాజెక్టు వద్ద డ్యామేజిలు జరిగి రెండేళ్ళు కాగా ప్రభుత్వం ఏడాదిపాటు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించి గత సంవత్సరం మరమ్మత్తులకు 110కోట్లు రూపాయల నిధులు మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ 30నుండి35 శాతం పనులుచేయగా దాదాపు 22కోట్ల రూపాయలు బిల్లుల పెండింగ్ పడడంతో పనులు నిలిపివేశారు. ఇక నాటినుండి నేటివరకు పనులు పున:ప్రారంభం కాలేదు. ఇలాంటి ప్రాధాన్యతగల ప్రాజెక్టుల పట్ల పాలకుల చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తుందని పలువురు విమర్శిస్తుండగా మళ్ళీ బారీ వర్షాలు కురిస్తే సోమశిల జలాశయ భద్రత ప్రశ్నార్ధకంగా ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. డౌన్స్ట్రీమ్ పనుల్లో ప్రధానంగా డైవర్షన్కెనాల్(11,12గేట్టు ఉన్న కాలువ) వరదలకు దెబ్బతినగా డివైడింగ్వాల్ పనులు తొలిగా పూర్తిచేయాలని అధికారులు ఆదేశించినా కాంట్రాక్టర్ ఆదిశగా పనులు చేయలేదు. గడపగడపకు





మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమశిలకు విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్రెడ్డి దృష్టికి ఈపనుల విషయం 6నెలల క్రితం అక్కడి ప్రజలు తీసుకెళ్ళగా. ప్రభుత్వంతో మాట్లాడి అక్టోబర్,నవంబరునెలల్గోగా పూర్తిచేఊయిస్తామని హామీ ఇచ్చారని అక్కడివారు చెబుతున్నారు. కాగా వారం క్రితం విక్రమ్రెడ్డి సిఎం జగన్మోహన్రెడ్డిని కలిసినపుడు ఈ సోమశిల డ్యామేజిల మరమ్మత్తుల గురించి వివరించారు. ప్రతిఏటా నవంబరు నెలలో వరదలు సంభవించడం, పైతట్టు ప్రాంతాలనుండి అధికంగా నీరు జలాయానికి చేరడం, అధికమైతే పెన్నానదికి , ఉత్తర,దక్షిణ కాలువలకు విడుదల చేయడం జరుగుతుంది. ఈదపా తీవ్ర వర్షాభావం కాగా జలాశయంలో తక్కువగా నీరు ఉండడం, వదరనీరు వచ్చే పరిస్థితి లేకపోగా గతనెలలో భారీ వర్షాలు అంటూ వాతావరణశాస్త్రవేత్తలు హెచ్చరిండంతో మళ్ళీ సోమశిల జలాశయం ముంగిట దెబ్బతిన్న ప్రాంతంలో ప్రమాదకరపరిస్థితి ఏర్పడుతుందా అనే సందేహం పలువురిలో కలిగింది. వెంటనే నిలిచిన పనులు పున:ప్రారంభించకుంటే నెల్లూరు నగరం, నదీపరీవాహక ప్రాంతాలకు పెనుప్రమాదకర పరిస్థితులు ఉంటాయని జనాలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా రైతాంగానికి ఆయువుపట్టుగా ఉన్న సోమశిల జలాశయాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు సత్వరమే నిధులు కేటాయించి బిల్లులు చెల్లించి మరమ్మత్తులు జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

# కాలనీవాసులకు చెట్టే షెల్టర్

**ఆత్మకూరు,మేజర్న్యూస్:**ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అంబేద్కర్నగర్ వద్ద ఒక బస్షెల్టరు నిర్మించాలన్న వారి అభ్యర్థన కంఠశోషగానే ఉందని వాపోతున్నారు. కాలనీ బస్టాండు వద్ద ఒక రచ్చబండ ఉండగా మద్యలో ఉన్న ఒక చెట్టే బస్షెల్టరుగా వినియోగించుకుంటున్నారు. ఎండల్లో సరే కానీ వర్షాకాలం ఈచెట్టు క్రింద తడిసిముద్ధవుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్ళనుండి తమ బస్టాండు వద్ద ఒక బస్షెల్టరు నిర్మించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులైనా తమ అసౌకర్యం, అవస్థ గుర్తించి ఒక బస్షెల్టరు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ అనిల్

వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా కూడా అనిల్ పని చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే అనిల్ కుమార్ యాదవ్ ను ఎంపీగా పంపడంతో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పై ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే వాళ్ల పేర్లు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే పలువురు మైనార్టీ నేతల పేర్లు కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## ఎంపీ ఆదాలను సన్మానించిన యంఆర్పీఏ అసోసియేషన్ సభ్యులు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** నెల్లూరు మెప్మా రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఎంపీ ఆదాల కార్యాలయంలో యంఆర్పీఏ సభ్యులు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యంఆర్పీఏ నాయకులు, సభ్యులు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి అసోసియేషన్ మూడవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా అసోసియేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని అసోసియేషన్ నాయకులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యంఆర్పీఏ అధ్యక్షురాలు జీ. సరళ, కార్యదర్శి భవాని, ట్రెజర్ షాహిదా, సభ్యులు మస్తానమ్మ, రమ, ప్రసన్న, భారతి, కరీమున్నీసా, మెహతాజ్, రాజరాజేశ్వరి, యశోదమ్మ, శీనమ్మ, కమల కుమారి, కృష్ణమ్మ, సుమతి, పవిత్ర, సుమతి, వీ.భారతి, పద్మజా గుల్జార్ బేగం, సునీత, శాలినీ, రమణి, రాజేశ్వరి, భవాని, ఆర్పిలు పాల్గొన్నారు.

## వాయిలపాలెం లో పౌర హక్కుల దినోత్సవం



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని తిరుమూరు పంచాయతీ వావిలపాలెం ఎస్టి కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ డివిజన్ మానిటరింగ్ మెంబర్ కూరపాటి రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ గిరిజన వాసులు వారికున్నటువంటి సమస్యలను విన్నవించుకున్నారు వాటిలో ముఖ్యంగా ప్రస్తుతం వారు ఉంటున్నటువంటి గృహాలు నివాసయోగ్యంగా లేవని వాటి స్థానంలో కొత్తవి నిర్మించి ఇవ్వాలని కోరారు ముఖ్యంగా గత 30 సంవత్సరాలుగా స్మశానముకు దారి లేకుండా ఇబ్బంది పడుతున్నామని అధికారుల చొరవతో స్మశానంకి దారి ఏర్పాటు చేయవలసిందిగా వేడుకున్నారు. ఈ సందర్భంగా కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ ఎస్ టి లకు సంబంధించినటువంటి హక్కుల గురించి, ప్రభుత్వ తరపున ఉన్నటువంటి అవకాశాల గురించి వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరులో గెలిచి సీఎం కుగిఫ్ట్ గా అందజేస్తా.



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.** రానున్న శాసనసభ ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో వైకాపా ఘనవిజయం సాధిస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిచి సీఎం జగన్ మోహన్ రెడ్డికి గిఫ్ట్ గాఅందజేస్తానని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితెలియజేశారు.తాడేపల్లిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని గూడూరు నియోజకవర్గ ఇంఛార్జ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మేరిగ.మురళీధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఇటీవల అధిష్టానం గూడూరుకు వైసిపి ఇన్చార్జిగా మురళీధరన్ను నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యం లో సలహాదారులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్సీని సజ్జల కోరారు. ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో వైకాపా ఘనవిజయం సాధిస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిపి సీఎం జగన్ మోహన్ రెడ్డికి గిఫ్ట్ గాఅందజేస్తానని తెలియజేశారు.

## కలెక్టర్ ను కలిసిన ఆర్డీవో కిరణ్ కుమార్



**గూడూరు .మేజర్ న్యూస్.**ఎన్నికల విధుల్లో భాగంగా జరిగిన బదిలీలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ గా లక్ష్మీ షా ను ప్రభుత్వం నియమించింది. బుధవారం నూతనంగా భాద్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ లక్ష్మి షా ని తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మి షా గూడూర్ ఆర్డీవో కిరణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## అల్పాహారానికి ఆర్థిక చేయూత

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని బిజంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చద పుతున్న విద్యార్థులకు స్టడీ అవర్స్లో అల్పాహారం అందించేందుకు బుధవారం దాతలు చేయూతనందించారు. 60 రోజులపాటు జరిగే స్టడీ కార్యక్రమానికి సాయంత్రం సమయంలో అల్పాహారం అందించేందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు కల్లూరి రవిరెడ్డి, దేవసాని జనార్దన్రెడ్డి, యూటీఎఫ్ నాయకులు పణిరాజ్, సుబ్బారెడ్డిలు సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాదించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.

## నియోజకవర్గస్థాయి టాలెంట్ టెస్టులో ఠాగూర్ విద్యార్థుల ప్రతిభ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** అపుస్మ నిర్వహించిన ఎం ఎం టి ఎస్ సి స్టేజ్ 2 నియోజకవర్గస్థాయి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టులో ఏఎస్ పేట లోని ఠాగూర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు ఈ మేరకు ఏ ఎస్ పేట లోని ఠాగూర్ పాఠశాల విద్యార్థులు కే మోహన్ నరేంద్ర ప్రథమ స్థానము వి యషిత ఐదవ స్థానమును ఆత్మకూరు నియోజకవర్గం స్థాయిలో సాధించినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆత్మకూరు సిఐ వేణు ఆత్మకూరు ఎంఈఓ నజీర్ భాషా ఆత్మకూర్ యం వి ఐ రాములు ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లుపాల్గొని అభినందించడం జరిగినది అలాగే ఈ మేరకు ఏఎస్ పేట లోని ఠాగూర్ పాఠశాలలో నియోజకవర్గస్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనపరచిన వారికి అభినందన సభ ఏర్పాటు చేసి ప్రథమ మరియు ఐదవ స్థానం పొందిన విద్యార్థులు కే మోహన్ నరేంద్ర వి యషితలను పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి డైరెక్టర్ కె దొరస్వామి రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## చెంబేడులో రైతులకు అవగాహన సదస్సు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పురుగు మందుల కంపెనీ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు చెంబేడు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భ%శీ%గా ఏర్పాటు చేసిన సదస్సులో శ్రీకాళహస్తి సేల్స్ ఎక్సిక్యూటివ్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇండోఫిల్ కంపెనీ వారు అంతర్జాతీయ ప్రమాణాలతో భారతదేశ వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా పురుగుమందులను తయారు చేస్తుందన్నారు. అలాగే వరి పంటకు సంబందించిన ఎరువుల యాజమాన్య%శీ%, తెగుళ్ళు మరియు పురుగు మందుల గురించి వివరించారు. అలాగే ప్రస్తుత%శీ% వరి పంటలో సుడిదోమ ఉధృతి అధికంగా ఆశించి వరి పంటను ఎక్కువ నష్టం కలుగ చేస్తుందన్నారు. దీని నివారణకు ఇండోఫిల్ కంపెనీ వారు నూతనంగా తీసుకు వచ్చిన స్కైస్టార్ అనే మందును సిఫార్సు చేశారు.దీని మోతాదు ఎకరాకు 133.2 గ్రా. 180 – 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే అగ్గి తెగులు, మెడ విరుపు మరియు మానిపండు తెగులుకు గాను మెర్జర్ అనే మందును ఎకరాకు 500 గ్రా. వాడుకోవలన్నారు. మరియు ఎ.ఎఫ్.మ్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేరు వ్యవస్త అభివృద్ధికి స్ప్రింట్ అనే మందు



మరియు కుళ్లుడు తెగులుకు ఐగ్లేర్ అనే మందులు సమర్థవంతంగా పనిచేస్తాయన్నారు. ఈ సదస్సుకు వచ్చినటువంటి రైతన్నలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మందులపై సందేహాలకు తమ కంపెనీ ప్రతినిధులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వారి సేవలను సద్వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీ.జీ.ఈ సతీష్ కుమార్ గారు మరియూ డీ.జీ.ఓస్ శివ, రవితేజ, బాబు, సతీష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరి హృదయాల్లో ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డిది ప్రత్యేక స్థానం

### - టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి .



**నెల్లూరు మేజర్ న్యూస్:** రాజకీయాల్లో వివాదరహితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి మన మధ్య లేకపోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ,మంగమూరు చైతన్య, కువ్వారపు బాలాజీ మంగమూరు రెండో వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద టిడిపి నేతలు వేణు సుబ్బు వారి స్నేహితులు కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజకీయాలలో ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి ప్రత్యేక శైలి అని,వివాదాల జోలికి పోకుండా,నగరాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆయన పనిచేశారని కోటంరెడ్డి గుర్తు చేశారు. పొంగూరు నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన సహకారంతో నెల్లూరు సిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఆయన రెండో వర్ధంతిని పురస్కరించుకొని సుమారు 500 మందికి అన్నదానం చేయడం గొప్ప విషయమని ఆయన కితాబిచ్చారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగమూరు చైతన్య, మాజీ , బ్రహ్మం గుప్తా, కొండా ప్రవీణ్, బచ్చల ప్రసాద్, బ్రహ్మానాయుడు, దాసరి వేణుగోపాల్, కొవ్వారపు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన ఎం.జనార్దన్ రెడ్డి.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**నాయుడుపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా ఎం.జనార్దన్ రెడ్డి బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన వి. శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా గిద్దలూరు కు బదిలీ అయిన విషయం తెలిసిందే.

## నారాభువనేశ్వరి ఆత్మకూరుకు రాక రేపే

### -మృతుడి కుటుంబానికి పరామర్శ

### -సమాచారమిచ్చిన పులిమి,చెరుకూరు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబు మాతృమూర్తి , దివంగత ఎన్.టి.రామారావు తనయ నారా భువనేశ్వరి శుక్రవారం ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అల్లీపురంలో నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసిన సమయంలో టివి చూస్తూ గుండెపోటుకు గురై మృతిచెందిన కముజుల వెంకటేశ్వర్లురెడ్డి కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించనున్నారు. నిజంగెలవాలి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను తట్టుకోలేక అసువులుబాసిన వారి కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తూ ఆ కుటుంబాలకు తమవంతుగా 3లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తున్న విషయం విధితమే. ఈనేపధ్యంలో అల్లీపురంలో కూడా వెంకటేశ్వర్లురెడ్డి కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. కాగా ఆ కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, 23వవార్డు టిడిపి ఇన్‌చార్జ్ చెరుకూరు పద్మావతమ్మలు పరామర్శించి నారా భువనేశ్వరి పర్యటించడం గురించి వివరించారు. ఈసందర్భంగా పులిమి శైలజారెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్లురెడ్డి తెలుగుదేశం వీరాభిమాని అని, వైసిపి అధికారంలోకి వచ్చినప్పటినుండి తన పెన్షన్‌ను సైతం వదులుకొని తీసుకొనకుండా మళ్ళీ తమ ప్రభుత్వం వచ్చాకనే తీసుకుంటానని పట్టుదలగా ఉన్నారని వివరించారు. తమ అభిమాన నాయకుడు నారాచంద్రబాబు నాయుడు అరెస్టయ్యారని వెంకటేశ్వర్లురెడ్డి తీవ్రమనస్థాపానికి గురయ్యారని, టివిలో ఈ వార్తను చూస్తు గుండెపోటుకుగురై కుప్పకూలి మృతిచెందాడని శైలజారెడ్డి పేర్కొన్నారు.

## ప్రతిభా విద్యార్థులకు అభినందనమందారాలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రగతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులు వివిధ పోటీపరీక్షల్లో అత్యంత ప్రతిభచూపి వివిధ స్థాయి ర్యాంకులు సాధించగా బుధవారం ఆస్కూల్లో కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ అమరావతిలు ప్రత్యేకంగా అభినందనసభ నిర్వహించారు. ఇటీవల నెల్లూరులో నిర్వహించిన ఎస్ఎటి(సైన్స్ అప్టిట్యూడ్ టెస్ట్)లో ఈపాఠశాలకు చెందిన 5వతరగతి విద్యార్థిని కె.సీతాప్రియ, 9వతరగతి విద్యార్థి కుర్రం ప్రవీణ్‌కుమార్‌లు రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు సాధించారు. 8వతరగతికి చెందిన విద్యార్థి కె.రాఘవరెడ్డి రాష్ట్రస్థాయి ద్వితీయస్థాయి ర్యాంకు సాధించారు. 7వతరగతి విద్యార్థి బి.వెంకటకౌశిక్ రాష్ట్ర తృతీయర్యాంకు సాధించారు. వారికి మెడల్స్, సర్టిఫికేట్లు అందజేసిన రామ్మోహన్‌రెడ్డి, అమరావతిలు వారిని అభినందించారు. ఈసందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎన్ఏఏటి(నేషనల్ అనలిటికల్ అప్టిట్యూటడ్ టెస్ట్)లో కూడా జాతీయస్థాయిలో 7,8,9,10 వర్యాంకులు సాధించారని పేర్కొంటూ వారిని కూడా అభినందించారు. ఇలాంటి ప్రతిభాపరీక్షల్లో తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి ర్యాంకులు సాధించేలా ప్రతిభ చూపడం అత్యంత ఆనందదాయకమన్నారు. ఈటెస్ట్‌లు విద్యార్థులకు బహుళప్రయోజనకరమని, వారిలో సృజనాత్మకత వెల్లడవుతుందని, భవిష్యత్తులో పోటీపరీక్షలకు సమాయత్తమయ్యేందుకు దోహదపడతాయని, వారిలో మేధస్సు మరింతగా పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అతిరథమహారథుల జన్మస్థలం బట్టేపాడు

















### -చట్టసభలు,స్థానికసంస్థలకు ప్రాతినిధ్యం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం బట్టేపాడు గ్రామం అతిరథమహారథులైన నాయకులకు పుట్టినిల్లుగా కొనసాగుతోంది. ఆత్మకూరు పట్టణానికి 3కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈగ్రామంనుండి పలువురు నాయకులు చట్టసభలు, స్థానికసంస్థలకు గతంలో, నేడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈగ్రామానికి చెందిన దివంగత డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి తొలుత ప్రభుత్వ వైద్యాధికారిగా కొనసాగి అనంతరం ఆత్మకూరులో స్వంతంగా బిఎస్ఆర్ హాస్పిటల్ ఏర్పాటు చేసి పేదల డాక్టర్‌గా పేరుగాంచారు. దాంతోపాటు ఆత్మకూరు అసెంబ్లీనియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఐదుదపాలు పోటీచేసి మూడుదపాలు శాసనసభ్యులుగా ఎన్నికై 15సంవత్సరాలపాటు ప్రజలకు సేవలందించారు. ఆయన క్యాబినెట్ ర్యాంకు కలిగిన రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా మూడేళ్ళపాటు కొనసాగారు. ఆయన కుమారుడు, ప్రస్తుత వైసిపి నాయకుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆత్మకూరు జెడ్పిటిసి మెంబరుగా గెలుపొంది జెడ్పిచైర్మెన్ పదవిని పొంది ఐదేళ్ళపాటు ప్రజలకు సేవలందించి పదవిలో కొనసాగారు. అంతకుముందు ఆయన జిల్లాలోని స్థానికసంస్థల నుండి శాసనమండలి సభ్యులుగా ఎన్నికై ఐదేళ్ళపాటు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించి ప్రజలకు సేవలందించారు. డాక్టర్ సుందరరామిరెడ్డి తనయుడు దివంగత డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తమ స్వంత వైద్యశాలలో ప్రజలకు వైద్యసేవలందిస్తూ ఆత్మకూరు ఎంపిటిసి మెంబరుగా రెండుదపాలు ఎన్నికై ఒకదపా మండలాధ్యక్షుడుగా ఎన్నికై ఐదేళ్ళపాటు మండల ప్రజలకు సేవలందించారు. ఆయన ఆత్మకూరు మేజర్‌పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికై ఐదేళ్ళపాటు సేవలందించారు. ఆయన ఆర్టీసీ నేషనల్‌మజ్దూర్‌యూనియన్ డిపోకమిటీ గౌరవాధ్యక్షుడుగా ఆరేళ్ళపాటు కొనసాగారు. జిల్లా టెలికం సలహామండలిసభ్యులుగా నియమితులై రెండేళ్ళపాటు కొనసాగారు. ఆయన జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా కూడా కొనసాగారు.ఈగ్రామానికి చెందిన ప్రముఖచిన్నపిల్లలవైద్యనిపుణులు,వైసిపి నాయకులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఆత్మకూరులో స్వంత వైద్యశాలనిర్వహిస్తూ వైద్యసేవలందిస్తూనే ఆత్మకూరు మండల జెడ్పిటిసి మెంబరుగా ఎన్నికై ఐదేళ్లపాటు ప్రజలకు సేవలందించారు. ఆయన గతంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా కూడా కొనసాగారు. ఆయన సతీమణి రాష్ట్ర ఖనిజాభివృద్ధిసంస్థ డైరెక్టర్‌గా కొనసాగుతుండగా గతంలో ఆమె రెండు దపాలు ఎంపిటిసి మెంబరుగా, ఒకదపా మున్సిపల్ కౌన్సిలర్‌గా కొనసాగారు. అదే గ్రామానికి చెందిన దివంగత నాపా పెంచలయ్య ఆత్మకూరు మండల జెడ్పిటిసి సభ్యులుగా ఎన్నికై ఐదేళ్ళపాటు ప్రజలకు సేవలందించారు. ఒకే గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, నాపాపెంచలయ్యలు జెడ్పిటిసి మెంబర్లుగా ఎన్నికకావడం విశేషం. ఈగ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా పనిచేసి రిటైర్‌కాగా ఆమె ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై కొనసాగుతూ ప్రజలకు సేవలందిస్తున్నారు. ఆమె తనయుడు, ఆత్మకూరులోని అభిరామ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్‌డైరెక్టర్ డాక్టర్ కోడూరు శ్రావణ్‌కుమార్‌రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా కూడా ఎన్నికై అటు వైద్యసేవ, ఇటు ప్రజాసేవలో కొనసాగుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన దివంగత వాసిపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి బట్టేపాడు సొసైటి అధ్యక్షుడుగా ఎన్నికై జిల్లా కేంద్రసహకారబ్యాంకు డైరెక్టర్‌గా నాలుగేళ్ళ వ్యవహరించారు. ఈగ్రామానికి చెందిన డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి బట్టేపాడు మండలప్రాదేశికనియోజకవర్గ సభ్యులుగా ఎన్నికై కొనసాగుతూ ప్రజలకు సేవలందిస్తున్నారు. ఈగ్రామానికి చెందిన పలువురు వైద్యులు, న్యాయవాదులు , అధికారులుండగా రాజకీయంగా కూడా అనేకమంది ప్రజాప్రతినిధులుగా ఎన్నికకావడం, ప్రజలకు సేవలందించడం విశేషం. ఈనేతలంతా ప్రజాప్రతినిధులుగా గ్రామానికి పేరుప్రఖ్యాతులు గడించారు. ఇదే గ్రామానికి చెందిన మాజీ జెడ్పి చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి భవిష్యత్తులో చట్టసభలకు ప్రాతినిధ్యం వహించాలన్న యోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏమైనా ఒక చిన్నగ్రామంలో ఇంతమంది ప్రజానాయకులుగా కొనసాగడం గమనార్హం.



## "వెంకయ్య"ను కలిసిన నేతలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విక్రమసింహపురి ముద్దుబిడ్డ, అఖిలభారతస్థాయిలో అనేక పదవులు నిర్వహించిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆత్మకూరుకు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి సీనియర్ నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీ సాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకుడు పి.సురేంద్రరెడ్డిలు వెంకయ్యనాయుడును కలిశారు. వెంకయ్యనాయుడుకు వారు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఆత్మకూరు ప్రాంత పరిస్థితులు, పాడిపంటలు, అందరి యోగక్షేమాలను గురించి వెంకయ్యనాయుడు అడిగి తెలుసుకున్నారు.

## టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు.



**కావలి మేజర్ న్యూస్:** పట్టణంలో విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం రత్నమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి వారి శ్రీమతి దివంగత విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు బివి రత్నమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశ్రాంతి వసత గృహ విశ్రాంతి వసత గృహ సంక్షేమ అధ్యక్షులు ఖాదర్ బాషా మాట్లాడుతూ, ప్రసాద్ వారి శ్రీమతి రత్నమ్మ గతంలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేసేవారని మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని వారి పేరు మీద ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వశాంతి రమణయ్య విద్యార్థులు హాజరయ్యారు.

## కిలివేటిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా నాయుడుపేట నూతన మున్సిపల్ కమిషనర్ గా నియమింపబడిన ఎం.జనార్ధన్ రెడ్డి బుధవారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిషనర్ సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యని నాయుడుపేట లోని వారి యొక్క క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవయ్య మున్సిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయుడుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని అందుకు అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు.

## కిలివేటి సంజీవయ్యకు కృతజ్ఞతలు తెలిపిన కురుగొండ ధనలక్ష్మి.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి బుధవారం నాయుడుపేట పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే సంజీవయ్యకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి, తనను జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి కృషి చేయాలని కోరారు

## అల్లూరు పోలేరమ్మ కార్యక్రమంలో పాల్గొన్న కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలో తూర్పు గోగులపల్లిలో జరిగిన పోలేరమ్మ మహోత్సవ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు నాయకులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. యువత పెద్ద ఎత్తున కావ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు గిరిధర్, పి. శ్రీనివాసులుతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రం ఆహ్వాన కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి ,బీదా గిరిధర్ శ్రీనివాసులు కు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. మంగళ వాయిద్యాల మధ్య అమ్మవారిని దర్శించుకున్న కృష్ణారెడ్డి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకున్నారు.



# ఉత్తర క్రియలకు హాజరైన ఎమ్మెల్యే రామిరెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో 29వ వార్డుకు చెందిన ఎం. సులోచన ఉత్తర క్రియల సందర్భంగా బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాజరయ్యారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు శివ వారి కుటుంబ సభ్యుల లకు తోడుగా ఉంటామని ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, పెనుమల్లి అశోక్ వైఎస్సార్సీపీ నాయకులు నారాయణ ,నాయబ్ రసూల్ తదితరులు ఉన్నారు.

# కంటైనర్ టెర్మినల్ విషయంలో ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి.

## మాజీ మంత్రి సోమిరెడ్డి డిమాండ్.

**నెల్లూరు (కలెక్టరేట్) మేజర్ న్యూస్** జనవరి 31 కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. బీజేపీ,సీపీఐ,సీపీఎం, జనసేన పార్టీలు,టీడీపీ నేతలతో కలిసి పోరాటానికి సిద్ధమని ఆయన హెచ్చరించారు. మంత్రి కాకాణి మాటలు విని కృష్ణ పట్నం పోర్టు సీఈఓ జీ.జె రావు మాట్లాడాల్సిన మాటలేనా అవి అంటూ మాజీ మంత్రి ప్రశ్నించారు .వాస్తవాలు ఎందుకు దాచారో ఉద్యోగస్తులకు చెప్పాలని ఆయన కోరారు. కంటైనర్ టెర్మినల్ తరలింపుతో రాష్ట్రానికి పన్నుల రూపేణా వచ్చే ఆదాయం నష్టపోతున్నా సీ.ఎం జగన్ పట్టించుకోరా అంటూ నిలదీశారు. నెల్లూరు కలెక్టరేట్ వద్ద కంటైనర్ టెర్మినల్ ఉద్యోగులు, బీజేపీ నాయకులతో కలిసి చేస్తున్న ధర్నాకి సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడడం జరిగింది.దేశంలోనే టాప్ పోర్ట్ అయిన కృష్ణపట్నం సీఈఓ జీ.జేరావు మంత్రి కాకాణి మాటలవిని నిజాలు దాచిపెట్టి మాట్లాడడం సిగ్గుచేటు అని సోమిరెడ్డి విమర్శించారు.రోడ్డును పడ్డ పదివేల కుటుంబాలకు 2వేల మంది ఉద్యోగులకు సీఈవో ఖచ్చితమైన భరోసా ఇవ్వాగలరా అని ఆయన నిలదీశారు. వేలాదిమంది ఉద్యోగులకు ఉపాధినిచ్చే కంటైనర్ టెర్మినల్ మూసివేసి, రాష్ట్ర ఆదాయానికి గండి కొడదామని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. వామపక్షాలు, ఇతర పార్టీ నాయకులతో కలిసి ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. పోర్టులో అడ్డగోలుగా టాక్సు కట్టించుకుంటున్న టోల్ గేట్ ను అవసరమైతే ధ్వంసం చేస్తామని ఈ సందర్భంగా మీడియాతో చెప్పడం జరిగింది. బొగ్గు బూడిద కంటైనర్లతో



ముత్తుకూరు కాలుష్యంతో దెబ్బతింటుందని ఆయన ఆవేదన చూపారు. రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనంవల్ల పోర్టు పూర్తిగా ఉనికిని కోల్పోయిందని అమ్మాజీ మంత్రి విమర్శించారు.ఇప్పటికే పోర్టును మూసేస్తున్నట్లు ఆన్లైన్ సందేశాలను పోర్టు యాజమాన్యం పంపించిందని సోమిరెడ్డి ఆధారాలను మీడియా చూపించారు.అన్ని పార్టీలతో కలిసి కంటైనర్ టర్మినల్ కాపాడుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీ.ఎం జగన్ తీరుతో కంటైనర్ రవాణా ద్వారా వచ్చే ఆదాయంలో సుమారు 850 కోట్లు రాష్ట్రం నష్టపోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. దీన్ని అవకాశంగా చేసుకుని కంటైనర్ టెర్మినల్ ,బల్క్ కార్గోకు వినియోగించుకోవాలని అదానీ సంస్థ భావిస్తుందని మాజీమంత్రి తప్పు పట్టారు. పోర్టు కోసం భూములిచ్చిన రైతులకు బూడిద మిగులుతోంది. ఉద్యోగాలు అని దీనికి ఎవరు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పోర్ట్ సీఈవో ఉద్యోగస్తులకు భరోసా ఇవ్వగలరా అంటూ మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు వాళ్లు, ఆంధ్ర వాళ్ళు ఇంత అన్యాయం జరుగుతున్న చూస్తూ ఉండడానికి అంత చేతకాని వాళ్ళ లాగ కనిపిస్తున్నామా అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జయహో బీసీ కార్యక్రమం .. బిసిల ద్రోహి జగన్



**మేజార్ న్యూస్ కలిగిరి** ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు కలిగిరి, జలదంకి మండలాల నాయకుల తో జయహో బీసీ కార్యక్రమం కలిగిరి తెలుగు దేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల బాబు యాదవ్మాట్లాడుతూ బీసీ ల ద్రోహి జగన్ అని,ఎన్నికల సమయంలో బిసిలకు మాయమాటలు చెప్పినా జగన్ బిసిలకు ద్రోహం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ బిసిల కోసమే పుట్టిందన్నారు కావున బీసీలు గమనించి రాబోయే రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలని నియోజకవర్గంలో బొల్లినేని వెంకట రామారావు గెలిపించుకోవాలని తెలిపినారు కార్యక్రమంలో కలిగిరి మండల కన్వీన బిజ్జం కృష్ణారెడ్డి, జలదంకి మండల కన్వీనర్ మధు రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజం రాఘవేంద్ర, కలిగిరి మండల జనరల్ సెక్రెటరీ కాకు మహేష్, రైతు అధ్యక్షులు పొన్నూరు భాస్కర్ రెడ్డి,జిల్లా యాదవ సాధికారక కన్వీనర్ రవీంద్ర బాబు, పట్నం వెంకటేశ్వర్లు, ఉషా మాల్యాద్రి,చంద్రమౌళి,భాస్కర్,సర్పంచ్ లు, మాధవ్,మొక్క బాబు,తెలుగు యువత నాయకులు మదన్,వేములపాటి మణి, తదితర కలిగిరి జలదంకి బీసీ నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు

# బహుజన రాజ్యాధికార చైతన్య సభను విజయవంతం చేయండి.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** పెళ్ళకూరు మండలం పెన్నేపల్లి గ్రామంలో ఫిబ్రవరి 2వ తేదీన జరుగునున్న బహుజన రాజ్యాధికార చైతన్య సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు డివి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బహుజన రాజ్యాధికార చైతన్య సభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్లు పి గుర్రప్ప, టి విజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ పాల్గొంటారని తెలియజేశారు.

## కిలివేటి సంజీవయ్యకు కృతజ్ఞతలు తెలిపిన కురుగొండ ధనలక్ష్మి.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి బుధవారం నాయుడుపేట పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే సంజీవయ్యకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి, తనను జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి కృషి చేయాలని కోరారు.

## భువనేశ్వరి తోడుగా కలిసి నడుద్దాం

### మండల కన్వీనర్ ఓంకారం

### నేడే కొండాపురం మండలంలో నారా భువనేశ్వరి రాక



**కొండాపురం మేజర్ న్యూస్**తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతి చెందిన వారి కుటుంబన్ని పరామర్శించేందుకు గురువారం ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం కొమ్మి గ్రామం, హరిజనవాడ నందు ఉదయం 10:30 గంటలకు 'నిజం గెలవాలి'అంటూ ప్రజల ముందుకొస్తున్న- నారా భువనేశ్వరమ్మ కు తోడుగా కలిసి నడుద్దాం ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యంగా వివిధ పదవుల్లో ఉన్న మహిళ నాయకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, అలాగే కొండాపురం మండలం లోని, అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ టిడిపి నాయకుల చొరవ తీసుకొని, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, ముఖ్యంగా కార్యకర్తలు, టిడిపి అభిమానులు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేస్తారని మహిళలను కోరారు

## తుపిరి పెంచలయ్య చిరస్మరణీయులు.

### నివాళులర్పించిన పసుపులేటి...



**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ తుపిరి పెంచలయ్య చిరస్మరణీయులన్నారు పసుపులేటి సుధాకర్. ఇటీవల హఠాన్మరణం చెందిన తూపిరి పెంచలయ్య ఉత్తరక్రియల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెంచలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన ఆత్మ శాంతించాలని కోరుకున్నారు. సమాజ సేవలో నలుగురికి ఆదర్శంగా నిలిచిన పెంచలయ్యలేని లోటు తీరనిదని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు.

## బాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ: గణపర్తి కిషోర్ నాయుడు.

### చిట్టమూరులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం.

### తేదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, మండల నాయకులకు ఉప్పలమర్తిలో అపూర్వ స్వాగతం.

### బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీపై ప్రచారం.



**చిట్టమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా,క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి అధికారంలోకి వస్తే బాబు పాలన ఎలా ఉంటుందో వివరించి, అందరికీ అండగా నిలవాలని ఆ పార్టీ చిట్టమూరు మండలం అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం చిట్టమూరు మండలం ఉప్పలమర్తి పంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుంన్నారు. తెలుగుదేశం,జనసేన పార్టీల ఐక్యతతో భవిష్యత్తు గ్యారెంటీపై మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఇంటింటికి పాద యాత్రగా వెళ్లి మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించ నున్నట్లు చెప్పారు. చంద్రబాబు అక్రమ అరెస్టు,రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ అరాచక,అవినీతి పాలన,సామాన్య,పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసి,ఇంటింటి ప్రచారం జోరును పెంచారు. అంతకు ముందు ఉప్పలమర్తి గ్రామ దేవతకు పూజలు నిర్వహించి,ఇంటింటికి వెళ్లి అందరినీ

ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరిచి,తెలుగుదేశంను గెలిపించాలని కోరారు. భారీ కాన్వాయ్ తో,పెద్ద ఎత్తున పాల్గొన్న మండల నాయకుల ప్రచారంతో స్థానిక యువత,కార్యకర్తల్లో జోష్ నింపగా జై చంద్రబాబు,జైజై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమానికి హాజరైన మండల నాయకత్వానికి,స్థానిక నాయకులు అపూర్వ స్వాగతం పలికి,ఉత్సాహంగా ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. 2024 ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో విజయాన్ని నమోదు చేసి,చారిత్రాత్మక మెజారిటీని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మండల నాయకులు కామిరెడ్డి సునీల్ రెడ్డి,గుండుబోయిన కస్తూరయ్య,దువ్వూరు సుధాకర్ రెడ్డి,చెంచు రామయ్య ఆచారి,మేరుగ శీనయ్య,దొడ్డగ వెంకటరమణయ్య, బసవనూరు వెంకటేశ్వర్లు బల్లి ఉదయ్,కంటేపల్లి వెంకట రమణయ్య,కాకి ఏడుకొండలు, ముజ్మీర్,అబ్దుల్ రెహమాన్, అంకబాబు,సుబ్రమణ్యం, ముత్తురాజ,స్థానిక నాయకులు గుంపర్ల శ్రీనివాసులు,సిహెచ్ మురళీధర్,బందిలి అంకయ్య,బత్తల బలరామయ్య, వెంకటేష్,హరిలతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆసరా నిధుల విడుదలతో అక్కా చెల్లెమ్మల కళ్ళల్లో ఆనందం -మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**సీతారాంపురం మేజర్ న్యూస్** రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మల కళ్ళల్లో ఆనందం చూసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగో విడత ఆసరా నిధులను విడుదల చేశారని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన సీతారామపురం ఆర్టీసీ గ్రౌండ్లో జరిగిన వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత సంబరాలు కార్యక్రమానికి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసారు. మండల ఎంపీపీ చితంరెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి జ్యోతి వెలిగించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆసరా సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెగాపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వరుసగా నాలుగో సంవత్సరం నాలుగో విడతగా సీతారాంపురం మండల అక్క చెల్లెమ్మలకు మూడు కోట్ల 81 లక్షల రూపాయలు 5645 పొదుపు మహిళల కి లబ్ధి చేకూరిందని తెలిపారు. పొదుపు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నగదును వారి కుటుంబ పోషణకు వినియోగించుకుని, ఆర్థిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా ,వైద్యం, వ్యవసాయానికి ,అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, నిరుపేద కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చడం జరిగిందని తెలిపారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి అక్క చెల్లెమ్మ తమ తోడబుట్టిన అన్నలాగా జగనన్న ను మరల ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు చింతం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ పిసి అల్లు రాజు, పాణ్యం రమణయ్య, మండల జెసిఎస్ అధ్యక్షుడు బాలినేని మాబయ్య , సింగల్ విండో అధ్యక్షులు గోరంట్ల తిరుపాలు,సర్పంచులు దుగ్గయ్య, సచివాలయం కన్వీనర్లు లకిడి బ్రహ్మయ్య, పిడతలు ఓబులేసు, గుర్రం వెంకటసుబ్బయ్య, కలివేల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు సిగరెట్లు కొన్నాడు.. మూడు సవర్ల చైను కొట్టేశాడు



**పొదలకూరు మేజర్ న్యూస్..** రోజులాగే ఈ రోజు కూడ అంగడికి వచ్చాడు.. రెండు సిగరేటులు కొన్నాడు... మూడు సవర్ల చైనును అపహరించించుకోని వెళ్లాడు. ఈ ఘటన పొదలకూరు పట్టణంలోని తొగటవీధిలో బుధవారం చోటు చేసుకొంది. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొగటవీధికి చెందిన గుండా ఆదెమ్మ అనే వృద్దురాలు చిన్న దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తుంది. రోజు ఓ వ్యక్తి దుకాణం వద్దకు వచ్చి సిగరేట్ తాగి వెళ్లేవాడని అదే మాదిరిగా నేడు కూడ వచ్చి రెండు సిగరేట్లు అడిగి మెడలోని సరుడును లాక్కెళ్లినట్లు బాధితురాలు వాపోయింది. ఈ మేరకు కాస్తంత దూరం పరుగులు తీసిన ఫలితం లేకుండా పోయిందని తెలిపింది. దీంతో స్ధానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్ధలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంఈఓ జగదీష్ బాబుకు ఘన సన్మానం



**దక్కిలి మేజర్ న్యూస్ :** దక్కిలి మండల విద్యాశాఖ అధికారి 2 పినపాక జగదీష్ బాబు కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిగా ఉత్తమ పనితీరు కనబరచినందుకు గాను డివిజనల్ స్థాయి అవార్డును పొందినందుకు గాను జగదీష్ బాబును ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎంఈఓ 1 వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే డివిజన్ స్థాయి రావడం చాలా అభినందనీయమని ఆయనకు మరిన్ని పురస్కారాలు అవార్డులు రావాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు .

# తిమ్మా నాయుడు పాలెంలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సంత కాళహస్తీశ్వర స్వామి ఆలయ నూతన పునః నిర్మాణం..



**కోట ,మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండలం తిమ్మా నాయుడుపాలెంలో వెలసివన్న పురాతన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సంత కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ నూతన ఆలయ భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరగనుంది. ఈ ఆలయ పునః నిర్మాణ పనులను తిమ్మ నాయుడుపాలెంకు చెందిన గ్రామస్థుల పరిసర ప్రాంతాల ప్రజల సహాయ సహకారాలతో ఆలయ పునఃనిర్మాణపనులను(జీర్ణోధ్ధారణ) ప్రారంభించనున్నారు. ఇందుకు వేద పండితులు ఈ నెల 2 వ తేదీన శుక్రవారం ఉదయం 9-15,10-30 గంటలకు భూమి పూజ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ఆ గ్రామస్థులు తమిళనాడు వివిధ ప్రాంతాల్లో పలు వృత్తుల్లో వున్న వారంతా హాజరు కానున్నారు. ఆలయ చరిత్రతిమ్మ నాయుడుపాలెంలో ప్రస్తుతం ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం 16వ శతాబ్దంలో నిర్మించినట్లు శాసనాలు చెబుతున్నాయి. అటు తర్వాత ఈ ఆలయంలో ధూప దీప నైవేద్యాలను కీర్తి శేషులు మల్లాపు శివయ్య శెట్టి దాదాపు అరవై సంవత్సరాలు పాటు ఆలయ దూప దీపనైవేద్యాలనుపరిరక్షించారు. ఆయన తదనంతరం 2005 వ సంవత్సరం నుంచి మల్లాపు రమేష్ కుమార్ధర్మకర్తగావ్యవహరిస్తున్నారు. ఆలయ బాగోగులు దైనందిన పూజా కార్యక్రమాలు చూస్తూ వస్తున్నారు. 1992, 2000 సంవత్సరంలో కుంభాభిషేకాలు జరిగాయి. ప్రస్తుత ఆలయ స్థానంలో నూతన ఆలయం పునః నిర్మించాలనినిర్ణయించారు. ఇందుకోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలతో ఆగమ శాస్త్ర పండితుల సూచనల మేరకు ఆ గ్రామ ప్రజలు నూతన ఆలయాన్ని పునః నిర్మించనున్నారు.

# వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు



## మహిళ సాధికారాతే జగన్ ధ్యేయం. మేకపాటి

**ఉదయగిరి మేజర్ న్యూస్.** వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు కార్యక్రమాన్ని స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పొదుపు మహిళలతో కలిసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు

4 విడతగా ఆసరా పథకం ద్వారా మూడు కోట్ల 81లక్షలు 5645 మంది అక్క చెల్లెమ్మలకు చెక్కులను బుధవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు అందజేయడం జరిగిందని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొదుపు మహిళా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణాల మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వమే తీర్చే విధంగా వైయస్సార్ ఆసరా పథకాన్ని చేపట్టారన్నారు. అందులో భాగంగా 4వ విడతలుగా ఆర్థిక సహాయం మంజూరుకుశ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ఉదయగిరి మండలానికి సంబంధించి 4వ సభ్యులకువారి పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని పాత బకాయిలు అన్నీ కూడా వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు అన్ని ఆర్థికంగా బలోపేతమై వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారుప్రతి ఒక్క మహిళ కూడా వారు పొదుపు చేసుకున్నందుకు ఆ సంఘాల ద్వారా మంచి రేటింగ్ కూడా జరిగి బ్యాంకు నుండి మరింత ఎక్కువగా రుణ సదుపాయం పొందే అవకాశం ఉందన్నారు. సంఘాలు నిర్వహించే యూనిట్లు అన్ని కూడా నిలదొక్కుకొని మరింత ఆదాయం చేకూరాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో అన్ని మహిళా సంఘాలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు పొదుపు రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పొదుపు మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా పొదుపు సభ్యుల ఖాతాల్లో విడతల వారీగా నగదు జమచేస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. పొదుపు మహి ళలు ప్రభుత్వం అందజేస్తున్న నగదును ఉపాధికి వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్య వైద్యం వ్యవసాయానికి పరిశ్రమలకు పోర్టు లకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు ఈ కార్యక్రమంలో ఏ సి శేషారెడ్డిఎపియం ఖాజారాంతుల సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ కిల్లిసలీం మండల అధ్యక్షులు గానుగ పెంట ఓబుల్ రెడ్డి మాజీ ఎంపీపి చేజర్ల సుబ్బారెడ్డి మాజీ మూలే వినయ్ కుమార్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు అక్కి భాస్కర్ రెడ్డి జడ్పి కోఆప్షన్ సభ్యులు గాజులు తాజుద్దీన్ మండల వైస్ ప్రెసిడెంట్ మట్ల శాంతి దాసరపల్లి సర్పంచ్ గౌస్ మొహిదీన్ మాజీ సర్పంచులు మూలే సుబ్బారెడ్డి మూలే అకుల్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సుభాని ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి వైయస్సార్ ఆసరా పథకంవివో ఏ లు సిబ్బంది తదితరులున్నారు

# జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వండి-ముప్పాళ్ళ

**ఉదయగిరి మేజర్ న్యూస్** జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని ఉదయగిరి నియోజకవర్గం జై భారత్ నేషనల్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పాళ్ళ శ్రీ రామరాజు తెలిపారు. బుధవారం నాడు మండల కేంద్రమైన ఉదయగిరి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన ,వారసత్వ రాజకీయాల కు స్వస్తి పలికేందుకు గాను, అవినీతి రహిత పారదర్శక పాలన అందించేందుకుగాను రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించారని తెలిపారు. ప్రజలు ఓటుకు నోటు తీసుకునే రోజులు పోయి, ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి, మెరుగైన భారతావని నెలకొల్పే నాయకుల కోసం, తమ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో విస్తృతంగా పర్యటించి, మండల స్థాయిలో జై భారత్ నేషనల్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేస్తానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ ఆశయాలను, ఆలోచనలను, ప్రజల్లోకి తీసుకొని పోతారని తెలిపారు. రాజకీయ పార్టీల ఉచిత హామీలకు స్వస్తి పలికి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించడమే తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోని కరపత్రాలు ద్వారా ప్రతి ఒక్కరికి చేర్చేలా చేస్తానని తెలిపారు.



ప్రత్యేక హోదా కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని తెలిపారు. తాను డిఎస్పి స్థాయిలో రిటైడ్ అయ్యి రాజకీయాల్లోకి వచ్చానని స్వార్ధంగా ప్రజల సేవ చేస్తారని తెలిపారు. తన సొంత మండలం సీతారామపురం మండలం జయపురం గ్రామమని . ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు ఒక అవకాశం ఇస్తే ఉదయగిరి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజాసేవలో ఉంటానని తెలిపారు. తనకు వచ్చే పెన్షన్ నిధులతో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఎన్నికలు ముగిసే వరకు ఒక శ్రామికుని వలె కాకి దుస్తుల్లో ప్రజల మధ్య ఉంటారని తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో పలు దుకాణాల వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక : ఎమ్మెల్యే మేకపాటి

**: రూ.3.50కోట్లతో సంక్షేమాభివృద్ధికి నిధులు**

**: రూ.46 లక్షలతో అభివృద్ధి పనులు**

**: రెవెన్యూ సమస్యలను పరిష్కారంతో 97 మంది రైతులకు ప్రయోజనం**

**: భిల్లుపాడు విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే మేకపాటి**



**చేజర్ల, మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరిన మేరకు ప్రతి గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలన్నింటిని కల్పిస్తామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.

బుధవారం చేజర్ల మండలం భిల్లుపాడు గ్రామంలో విజయీభవ యాత్రను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలందరితో మాట్లాడారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపొందించుకుని పనిచేస్తున్నామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామంలో ఇప్పటి వరకు రూ. 16లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఇంటిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాల ద్వారా, ఇతర అభివృద్ధి నిధుల ద్వారా రూ. 3.50 కోట్ల వరకు సంక్షేమాన్ని అందచేశారని వివరించారు. గ్రామంలో 8 మంది విద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన నూతన సంస్కరణలతో, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాము ఏర్పాటు చేసిన రెవెన్యూ సమన్వయకమిటి సభ్యుల సహకారంతో భిల్లుపాడు గ్రామంలో 97 మంది రైతులకు చెందిన సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. ఇందులో సర్వీస్ ఇనాం కింద30 ఎకారాలు, సాదాబైనామా కింద 5 ఎకరాలు, అసైన్ మెంట్ హక్కు మంది కింద 5 మందికి 8 ఎకరాలు, 27మంది రైతులకు నోషనల్ ఖాతాలు పరిష్కారం కావడంతో 45 ఎకరాల్లో రైతులకు సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. గ్రామంలో ఎఫ్ డిఆర్ నిధుల ద్వారా రూ. 30లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో మేం చేసిందే చెప్పామని, రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన విధంగా మిగిలిన సీసీ రోడ్లు, ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నామని అన్నారు.

సచివాలయంలో ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకంతో ఇప్పటి వరకు గ్రామస్తులు 23 సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిలో 18 సమస్యలు పరిష్కరించామని అన్నారు. వాలంటీర్ల సహకారంతో ప్రజలు ఎవరైనా సమస్యలు తెలిపితే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పరిష్కరిస్తున్నామని, ప్రజలు ఈ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ గొర్ల శివ కుమారి, మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పునూరు బాలగంగాధర్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, అన్నలూరి శ్రీనివాసులు నాయుడు, పీర్ల జయరామయ్య యాదవ్, ఆడిరెడ్డి మస్తాన్ రెడ్డి,గెజ్జి నాగార్జున,కొమ్మి సిద్దుల నాయుడు, గోనుగుంట రాంబాబు మరియు మండల అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ - ఎంపీ ఆదాల

**జగనన్న 3వేలు పింఛన్ అవ్వ తాతలకు ఆధారం**

**మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించిన సీఎం జగనన్న**

**మహిళలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండి**

**కృతజ్ఞతా భావంతో ఆసరా**

**సంబరాలకు తరలివచ్చిన మహిళలు**

**మహిళలతో కిక్కిరిసిన**

**పరమేశ్వరి కళ్యాణమండపం ప్రాంగణం**

**థాంక్యూ సీఎం సార్ నినాదాలతో**

**హోరెత్తిన పరమేశ్వరి కళ్యాణమండపం**





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు పథకం ద్వారా రాష్ట్రంలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సీఎం జగనన్న ఇస్తున్న 3000 రూపాయల పింఛన్ అవ్వ తాతలకు ఆధారంగా మారిందని, వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులకు భారం పడకుండా వారివారి ఆసుపత్రి ఖర్చులకు, ఇతర ఖర్చులకు జగనన్న ఇచ్చే 3,000 పింఛన్ చాలా ఉపయోగకరంగా ఉందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.సీయం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు ఇచ్చిన హామీ మేరకు వరుసగా నాలుగో విడత ఆసరాను విడుదల చేసిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గ్రామాలకు సంబంధించిన పొదుపు సంఘాల మహిళలకు నాలుగో విడత ఆసరా సంబరాల కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం సందడి వాతావరణంలో నిర్వహించారు. ఆసరా 4వ విడత సంబరాలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వందలాదిగా తరలివచ్చిన పొదుపు మహిళలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాల సోదరీ సోదరీమణులకు ఇచ్చిన మాట ప్రకారం ఎంత కష్టమైనా వారి ఆర్థిక తోడ్పాటుకు పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. కేవలం రోడ్లు వేస్తేనే అభివృద్ధి కాదు నాణ్యవంతమైన విద్య, వైద్యం తోపాటు ప్రతి ఇంటిలో ఆర్థిక తోడ్పాటు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదిశగానే సీయం వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వాటి ఫలాలను కూడా మహిళల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మహిళలందరూ మంచి మనసుతో ఆలోచించి సీయం వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. 4వ విడత ఆసరా సంబరాల్లో పాల్గొనేందుకు తరలివచ్చిన అశేష మహిళ సోదరీ సోదరీమణులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. 4వ విడత ఆసరా సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు థాంక్యూ సీఎం సార్ అనే ప్లక్ కార్డులను చేతబట్టి వారి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. థాంక్యూ సీఎం సార్ థాంక్యూ సీఎం సార్ థాంక్యూ సీఎం సార్ అనే నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల పొదుపు సంఘాలకు సంబంధించి 4వ విడత ఆసరా చెక్ ను పొదుపు సంఘాల సభ్యులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అందించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వరుసగా 4వ విడత పొదుపు సంఘాలకు ఆసరా కార్యక్రమాన్ని అందించిన సీయం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎంపీ ఆదాల సమక్షంలో పొదుపు సంఘాల మహిళలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసి చైర్మన్ పేర్నటి కోటేశ్వర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు మహిళ గౌరీ, రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి,ఎంపీపీ విజయ్ కుమార్, సర్పంచులు వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్బారెడ్డి, కార్పొరేటర్ లో ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, టి అశోక్ కుమార్, పీ రామ్మోహన్, జిల్లా యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు సుధాకర్ రెడ్డి, పీ పద్మజ యాదవ్,వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, నెల్లూరు నగర దివ్యాంగుల అధ్యక్షులు రింగ్ రియాజ్, రొంపిచర్ల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరి కి స్వాగతం పలికిన అబ్దుల్ అజీజ్.





**నెల్లూరు మేజర్ న్యూస్:**నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గానికి విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కు సింగరాయ కొండ వద్ద నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ స్వాగతం పలికారు.

# విద్యుత్ స్తంభాలు మార్చండి.

**ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెట్టిన అధికారులు.**

**తమ ఆవేదన వ్యక్తం చేసిన వార్డు ప్రజలు.**





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో విద్యుత్ అధికారుల అరాచకాలు అక్రమాలు అవినీతి రోజు రోజుకి పెరిగిపోతున్నాయని దానికి కావలి క్రిస్టియన్ పేట మొదటి వీధిలోనే ఒక వైద్యశాల దగ్గర ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫారం నడిరోడ్లో నాటిన విద్యుత్ సంబమే దీనికి ఉదాహరణ మరియు విద్యుత్ అధికారుల పరాకాష్టకు నిదర్శనమని చెప్పవచ్చు కావలి పట్టణంలో ఎప్పటినుంచో 33 వ వార్డులో విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయి పాత పడిపోయిన మార్చమని ఎన్నిసార్లు అధికారులకు అర్జీలు పెట్టినప్పటికీ ఎన్నిసార్లు అధికారులు చుట్టూ తిరిగినప్పటికీ సమస్య పరిష్కరించడం లేదని బుధవారం 33 వ వార్డు ప్రజలు పిఎస్ఆర్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుగుణమ్మకు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఐరన్ స్తంభాల వలన ఇబ్బందిగా మారిందని, ఎప్పుడు ఈ స్తంభాలు పడిపోతాయో అక్కడ తిరిగే ప్రజలకు విద్యుత్ షాక్ వలన ఇబ్బందులు జరుగుతాయని భయాందోళనలతో వ్యక్తపరిచారు. దీనిపై స్పందించిన పసుపులేటి సుగుణమ్మ వెంటనే అధికారులతో మాట్లాడతామని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కావలి పట్టణంలో ఒక ప్రణాళిక ప్రకారం హద్దులు ప్రకారం స్తంభాలు వేయడం కానీ ట్రాన్స్ఫారం పెట్టడం కానీ నియమ నిబంధనలను ఉల్లంఘించి చేస్తున్నారని ఇటు ప్రజాసంఘాలు ప్రజలు వాపోతున్నారు.

# రియల్ పోలీస్ షేక్ కరీం సాహెబ్ కు సెల్యూట్.





**పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం.**

**అవార్డులు,రివార్డులతో ఆదర్శం పోలీస్ కరీం ప్రస్థానం.**

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** క్రైమ్ బ్రాంచ్ నాయుడుపేటలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ షేక్ కారీం సాహెబ్ సేవలకు సెల్యూట్ అంటూ పలువురు కొనియాడారు. బుధవారం పదవీ విరమణ సందర్భంగా ఆయనను తిరుపతిలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సేవలను పలువురు కొనియాడారు.క్రైమ్ బ్రాంచ్ లో రియల్ పోలీసుగా సేవలందించి,అవార్డులు,రివార్డులు సొంతం చేసుకున్న కరీం సాహెబ్ ఆదర్శప్రాయుడని కొనియాడారు.ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ,విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడిళ్ళకు లోను కాకుండా,కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరిచి వందకు పైగా అవార్డులు సొంతం చేసుకుని చరిత్ర సృష్టించారన్నారు.1992 నుంచి క్రైమ్ డిపార్ట్మెంట్లో విధి నిర్వహణలో మచ్చలేని మనిషిగా ఎస్పీల దగ్గర మన్ననలు పొందారన్నారు. క్రియా బ్యాంకు దోపిడీ కేసులో దొంగలను పట్టుకుని,రికవరీ చేయడంలో ఆయన తెగువ అనన్య సామాన్యమన్నారు. వివిధ చోరీ కేసులలో పరిష్కారం చూపి నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం,గూడూరు లైన్స్ క్లబ్ వారి మన్ననలు పొంది ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసలు అందుకుని,చదలవాడ ట్రస్ట్ ద్వారా బెస్ట్ కానిస్టేబుల్ అవార్డులను సొంతం చేసుకున్నారన్నారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్లో ప్రస్తుతం క్రైమ్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ కరీం సాహెబ్ అంతర్రాష్ట్ర ముఠా దొంగలను పట్టుకుని,రికవరీ చేయడంలో చూపిన తెగువకు ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఘనత ఆయనదేనన్నారు. కష్టజీవిగా,రైతుబిడ్డగా తనదైన ముద్ర వేసుకుని రాణిస్తున్న కరీం సాహెబ్ తీరు అందరికీ ఆదర్శమన్నారు. ఆయన సేవలను కొనియాడిన పలువురు షేక్ కరీం సాహెబ్,షేక్ సలీమా దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి,సత్కరించి,శేష జీవితం ప్రశాంతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరీం సాహెబ్ పెద్ద కుమారుడు షేక్ సిరాజ్. సాఫ్ట్వేర్ ఇంజనీర్ బెంగళూరు. రెండవ కుమారుడు డాక్టర్ ఆర్తో ఎంబిబిఎస్ పీజీ నెల్లూరు నారాయణ. తమ్ముడు షేక్ నజీర్ బాషా నేటి దినపత్రిక సూర్య ఉమ్మడి నెల్లూరు జిల్లా బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్నారు